# సమతుల్య ఆహారంతోనే ఆరోగ్యం



- డిఎంహెచ్ఓ తుకారం రాథోడ్

**బూర్గంపహాడ్, ఫిబ్రవరి 13 (ప్రజాజ్యోతి):** విద్యార్థులు, గర్భిణీలు పోషక ఆహారం లోపం బారిన పడకుండా సమతుల్య ఆహారం తీసుకోవాలని డిఎంహెచ్ఓ తుకారం రాథోడ్ సూచించారు. శుక్రవారం మండలంలోని మోరంపల్లి బంజర జడ్పీ హైస్కూల్ లో ఐటీసీ సారపాక ఆధ్వర్యంలో నిర్వహించిన రక్తహీనత (అనీమియా) అవగాహన కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా విద్యార్థులు, గర్భిణీ స్త్రీలకు స్వయంగా

మిగతా 2 లో...




జాతీయ తెలుగు దినపత్రిక

ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

భద్రాద్రి కొత్తగూడెం

శనివారం | 14 | ఫిబ్రవరి | 2026 | పేజీలు : 5


- ముందే చెప్పిన ప్రజాజ్యోతి..
- కాంగ్రెస్ – సీపీఐ 22 సమబలం
- బీఆర్ఎస్ 8కే పరిమితం
- ఖాతా తెరిచిన బీజేపీ
- స్వతంత్రులు కీలకమా..




# గూడెంలో... హంగ్...

## కాంగ్రెస్స్ 22, సిపిఐ 22, బిఆర్ఎస్ 08, బిజెపి 01, సిపిఎం 01, స్వతంత్రులు 06

కొత్తగూడెం కార్పొరేషన్ ఎన్నికల ఫలితాలు పట్టణ రాజకీయాలను కొత్త మలుపు తిప్పాయి. మొత్తం 60 డివిజన్లలో పాలక పక్షంగా నిలవాలంటే అవసరమైన 31 స్థానాలు ఏ ఒక్క పార్టీకి రాకపోవడంతో కార్పొరేషన్ లో హంగ్ పరిస్థితి స్పష్టమైంది. కాంగ్రెస్ 22, సీపీఐ 22 స్థానాలు గెలుచుకుని సమబలం సాధించాయి. బీఆర్ఎస్ 8 స్థానాలకు పరిమితమైంది. బీజేపీ 1, సీపీఎం 1 స్థానం దక్కించుకోగా, 6 మంది స్వతంత్రులు గెలిచారు. ఈ లెక్కలు చూస్తే ఓటర్లు ఎవరినీ పూర్తి మెజార్టీతో అధికారంలోకి పంపాలన్న ఉద్దేశంతో ఓటేయలేదన్నది స్పష్టంగా కనిపిస్తోంది. అయితే ఈ అంశాన్ని ప్రజాజ్యోతి ముందే చెప్పింది. ఈ నెల 9 వ తారీఖున స్పష్టత లేని బరి కొత్త గూడెం లో హాంగ్ సంకేతాలు అనే పేరిట ఓ ప్రత్యేకమైన కథనాన్ని ప్రచురించింది. 13 న తేలిన ఫలితాలలో ఇదే నిజమైంది.



2 లో..

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ప్రజాజ్యోతి



జాతీయ తెలుగు దినపత్రిక

ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

09 Feb 2026 - Page 1

స్పష్టతలేని బరి...

హంగ్ సంకేతాలు..!?

- కొత్తగూడెం కార్పొరేషన్ లో అనిశ్చిత వాతావరణం
- స్పష్టమైన మెజార్టీకి దూరంగా మూడు ప్రధాన పార్టీలు
- కాంగ్రెస్, సీపీఐ, బీఆర్ఎస్ మధ్య త్రిముఖ పోరు
- మేయర్ పీఠం కోసం ఎన్నికల తర్వాతే అసలు రాజకీయాలు?
- ఇల్లందు, అశ్వరావుపేట మున్సిపాలిటీలలో కాంగ్రెస్ అనుకూలం..
- తొలిసారి ఖాతా తెరవనున్న బిజెపి..

## ప్రజా జ్యోతి ముందే చెప్పింది...

# అక్షరాల నిజమైంది!

ఈనెల 9న ప్రచురించిన మా ప్రత్యేక కథనం — "స్పష్టత లేని బరి...హంగ్ సంకేతాలు" నేడు వెలువడిన కొత్తగూడెం కార్పొరేషన్ ఫలితాలు అదే చిత్రాన్ని చూపించాయి. కాంగ్రెస్ – 22, సీపీఐ – 22, బీఆర్ఎస్ – 8, ఇండిపెండెంట్లు – 6, బీజేపీ – 1, సీపీఎం – 1 మొత్తం 60 డివిజన్లలో మెజార్టీకి అవసరమైన 31 స్థానాలకు ఏ పార్టీ చేరుకోలేదు. ప్రజా జ్యోతి ముందే విశ్లేషించినట్టుగానే హంగ్ పరిస్థితి ఏర్పడింది. ముఖ్యంగా బీజేపీ ఖాతా తెరవనుందని మా కథనంలో సూచించగా — అది కూడా నిజమైంది. ఇది కేవలం ఫలితాల విశ్లేషణ కాదు. స్థానిక రాజకీయ సమీకరణాలపై ముందుగానే ఇచ్చిన ఖచ్చితమైన అంచనా. ఫలితాల తర్వాత అసలు రాజకీయాలు మొదలవుతున్న వేళ — ప్రజా జ్యోతి విశ్లేషణను గుర్తుచేసుకోవాల్సిందే.

# 13 ఐఈడీలు నిర్వీర్యం, భారీ డంపు స్వాధీనం

- ఆరు మావోయిస్టుల స్మారక స్తూపాల కూల్చివేత

**చర్ల, ఫిబ్రవరి 13:(ప్రజా జ్యోతి ):** ఛత్తీస్గఢ్ రాష్ట్రంలోని బీజాపూర్ జిల్లాలో మావోయిస్టులకు వ్యతిరేకంగా నిర్వహిస్తున్న ప్రభావవంతమైన నక్సల్ వ్యతిరేక కార్యకలాపాలలో భాగంగా, ఉసూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని సి ఆర్ పీ ఎఫ్ 196 బెటాలియన్ కోబ్రా 204 సంయుక్త బృందం తడ్పాలా హిల్స్ ప్రాంతంలో తీవ్రమైన నక్సల్ వ్యతిరేక ఆపరేషన్ ను ప్రారంభించింది. ఈ ఆపరేషన్ సమయంలో భద్రతా దళాలు పెద్ద విజయాన్ని సాధించాయి, అక్కడ మావోయిస్టులు రెండు వేర్వేరు ప్రదేశాలలో భూమి కింద ప్లాస్టిక్ డ్రమ్ములు

మిగతా 2 లో...



# హస్తం సునామీలో..

## కారు గల్లంతు

- మున్సిపల్ ఎన్నికల్లో వార్ వన్ సైడ్
- కాంగ్రెస్-19.. బిఆర్ఎస్-3, స్వతంత్రులు ఇద్దరు గెలుపు
- చైర్మన్ పీఠం కాంగ్రెస్ కైవసం
- గత ఎన్నికల ఫలితాలు పునరావృతం



4 లో ...

## 13 ఐఈడీలు నిర్వీర్యం, భారీ డంపు స్వాధీనం





(మొదటి పేజీ తరువాయి...)

పాలిథిన్ సంచులలో దాచిపెట్టిన పేలుడు పదార్థాలు, రేషన్ ఇతర మావోయిస్టు పదార్థాలను స్వాధీనం చేసుకున్నారు. భారీ మొత్తంలో పేలుడు పదార్థాలు స్వాధీనం చేసుకున్నారు. భద్రతా దళాలు స్వాధీనం చేసుకున్న సామగ్రి: డిటోనేటర్లు – 13ముక్కలు,గన్ పౌడర్ – 11 కిలోలు,ప్లాస్టిక్ డ్రమ్ములు – నాలుగు, స్టీల్ డ్రమ్ – రెండు,ఇనుప డ్రమ్ – రెండు, వీటిలో మావోయిస్టు యూనిఫాంలు, బూట్లు, టోపీలు, తీగలు, యు ఎస్ బీ కేబుల్స్, సోలార్ ప్లేట్లు ఇతర మావోయిస్టు సాహిత్యం సామగ్రి ఉన్నాయి.13 ప్రెజర్ స్విచ్ ఐ ఈ డి లు ,ఒక దిశ ఐ ఈ డి న ధ్వంసం చేయబడ్డాయి.ఈ ప్రాంతంలో మందుపాతర తొలగింపు సమయంలో, మావోయిస్టులు భూమిలో నాటిన 13 బీర్ బాటిల్ ప్రెజర్ స్విచ్ సిస్టమ్ ఐ ఈ డి లు ఒక డైరెక్షన్ ఐ ఈ డి (ఇనుప పైపుతో తయారు చేయబడింది) స్వాధీనం చేసుకున్నారు.స్వాధీనం చేసుకున్న అన్ని ఐ ఈ డి లను భద్రతా ప్రమాణాలను అనుసరించి అక్కడికక్కడే సురక్షితంగా నిర్వీర్యం చేశారు.

**మావోయిస్టు స్మారక చిహ్నాల కూల్చివేత:**

ఈ ఆపరేషన్ సమయంలో, భద్రతా దళాలు టేక్మెట్ల కుంజంపారా ప్రాంతంలో నిర్మించిన మావోయిస్టు స్మారక చిహ్నాన్ని కూడా కూల్చివేసాయి. ఇంతలో, మోదక్ పాల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని పాంగుడ్ గ్రామంలో, మోదక్ పాల్ పోలీస్ స్టేషన్ సి ఆర్ పీ ఎఫ్ బి /62 బెటాలియన్ నుకన్ పాల్ సంయుక్త బృందం మావోయిస్టులు గతంలో నిర్మించిన మొత్తం ఆరు మావోయిస్టు స్మారక చిహ్నాలను కూల్చివేసింది.

**సైబర్ నేరాలపై అవగాహన కార్యక్రమం :**

ఈ సందర్భంగా గ్రామస్తుల సమస్యలను త్వరగా పరిష్కరించడం పోలీసుల –ప్రజల మధ్య సంభాషణను బలోపేతం చేయడం లక్ష్యంగా అక్కడికక్కడే ఒక మొబైల్ పోలీస్ స్టేషన్ ను కూడా ఏర్పాటు చేశారు. దీనిలో గ్రామస్తుల ఫిర్యాదులు సమస్యలను వినిపించారు. ఆన్ లైన్ మోసం, నకిలీ కాల్స్, ఓ టి పీ మోసం సోషల్ మీడియాను సురక్షితంగా ఉపయోగించడం గురించి భద్రతా దళాలు గ్రామస్తులకు తెలియజేసి అప్రమత్తంగా ఉండాలని వారికి అవగాహన కల్పించారు. గ్రామస్తులు భద్రతా దళాలను ప్రోత్సహించారు. ప్రచారం లో సందర్భంగా గ్రామస్తులు "భారత్ మాతా కీ జై" నినాదాలతో భద్రతా దళాలను ప్రోత్సహించారు.

## సమతుల్య ఆహారంతోనే ఆరోగ్యం

(మొదటి పేజీ తరువాయి...)

అనీమియా స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహించారు.అనీమియా లక్షణాలు, కారణాలు, నివారణ చర్యల గురించి వివరించారు. మంచి ఆరోగ్యం కోసం సమతుల్య ఆహారం, రోగనిరోధక శక్తి పెంపు ఆకుకూరలు, తాజా కూరగాయలు, పండ్లు, డ్రై ఫ్రూట్స్ వినియోగం అవసరమని తెలిపారు.అనంతరం కుష్టు వ్యాధిపై విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు.ఈ కార్యక్రమంలో పిహెచ్సి వైద్యురాలు డా.సాహితి,స్థానిక సర్పంచ్ బొర్రా సుభద్ర,ఉప సర్పంచ్ పొక్కుల రవి,డీపీఎంఓ మోహన్,ఎంపి హెచ్ ఈఓ రవి, గీతా పల్లవి,రాజేష్ కుమార్,పాఠశాల ఉపాధ్యాయులు,వైద్య ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.




# గూడెంలో... హంగ్...

**కాంగ్రెస్ 22, సిపిఐ 22, బిఆర్ఎస్ 08, బిజెపి 01, సిపిఎం 01, స్వతంత్రులు 06**



● భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ప్రజాజ్యోతి

**కొత్తగూడెం కార్పొరేషన్ ఎన్నికల ఫలితాలు పట్టణ రాజకీయాలను కొత్త మలుపు తిప్పాయి. మొత్తం 60 డివిజన్లలో పాలక పక్షంగా నిలవాలంటే అవసరమైన 31 స్థానాలు ఏ ఒక్క పార్టీకి రాకపోవడంతో కార్పొరేషన్ లో హంగ్ పరిస్థితి స్పష్టమైంది. కాంగ్రెస్ 22, సీపీఐ 22 స్థానాలు గెలుచుకుని సమబలం సాధించాయి. బీఆర్ఎస్ 8 స్థానాలకు పరిమితమైంది. బీజేపీ 1, సీపీఎం 1 స్థానం దక్కించుకోగా, 6 మంది స్వతంత్రులు గెలిచారు. ఈ లెక్కలు చూస్తే ఓటర్లు ఎవరినీ పూర్తి మెజార్టీతో అధికారంలోకి పంపాలన్న ఉద్దేశంతో ఓటేయలేదన్నది స్పష్టంగా కనిపిస్తోంది. అయితే ఈ అంశాన్ని ప్రజాజ్యోతి ముందే చెప్పింది. ఈ నెల 9 వ తారీఖున స్పష్టత లేని బరి కొత్త గూడెం లో హాంగ్ సంకేతాలు అనే పేరిట ఓ ప్రత్యేకమైన కథనాన్ని ప్రచురించింది. 13 న తేలిన ఫలితాలలో ఇదే నిజమైంది.**

- ముందే చెప్పిన ప్రజాజ్యోతి..
- కాంగ్రెస్ – సీపీఐ 22 సమబలం
- బీఆర్ఎస్ 8కే పరిమితం
- ఖాతా తెరిచిన బీజేపీ
- స్వతంత్రులు కీలకమా..

### ››› కాంగ్రెస్, సీపీఐకి సమ బలం..

కొత్తగూడెం కార్పోరేషన్ విషయంలో ఎన్నికల ముందు నుంచే స్పష్టమైన మెజార్టీ రాదన్న చర్చ సాగింది. త్రిముఖ పోటీ తీవ్రంగా మారుతుందని, ఓట్ల విభజన ఖాయం అని రాజకీయ వర్గాలు అంచనా వేశాయి. ఫలితాలప్ అనంతరం అదే జరిగింది. కాంగ్రెస్ రాష్ట్రంలో అధికారంలో ఉన్న పార్టీగా బలంగా పోటీ చేసినా పూర్తి ఆధిపత్యం సాధించలేకపోయింది. అయితే ఇక్కడ ఉన్న పరిస్థితులకి 22 స్థానాలు గెలవడం చిన్న విషయం కాదు. కానీ పాలన చేపట్టే స్థాయికి సరిపడే సంఖ్య మాత్రం రాలేదు. ఇది అధికార పార్టీకి ఓ మిశ్రమ సందేశం. మద్దతు ఉంది కానీ పూర్తిగా కాదు అని తేటతెల్లం అయ్యింది. ఇందులో ప్రధానంగా స్థానిక అసంతృప్తులు, అభ్యర్థుల ఎంపిక, అంతర్గత లెక్కలు ఫలితాల్లో ప్రతిబింబించాయి.కాంగ్రెస్ పార్టీ పదుల సార్లు సర్వే చేసి అభ్యర్థులను ప్రకటించిన ఎ మాత్రం ఫలితం లేకుండా పొయ్యింది. మంత్రి పొంగులేటి చరిష్మ కూడా ఇక్కడ పనిచేయ్యలేక పోయింది. అయితే సీపీఐ మాత్రం తన పట్టణ పట్టు మరోసారి చూపించింది. ఎమ్మెల్యే ప్రభావం, కేడర్ చురుకుదనం, పాత కార్మిక వర్గ అనుబంధం కలిసి పార్టీని కాంగ్రెస్ సరసన నిలిపాయి. అధికారంలో లేని పార్టీగా ఉండి 22 స్థానాలు గెలవడం రాజకీయంగా ప్రాధాన్యం కలిగిన విషయం. ఇది సీపీఐకి పట్టణంలో స్థిరమైన స్థానం ఉందన్న సంకేతం. కాంగ్రెస్ తో సమానంగా నిలవడం ద్వారా పార్టీ తన సామర్థ్యాన్ని నిరూపించింది.

### ››› బీఆర్ఎస్ కు హెచ్చరిక.. బిజెపి బోణి

బీఆర్ఎస్ కు ఈ ఫలితాలు గట్టి హెచ్చరికగా మారాయి. కేవలం 8 స్థానాలకు పరిమితమవడం పార్టీకి ఎదురుదెబ్బ. ఒకప్పుడు పట్టణంలో బలంగా ఉన్నామని చెప్పుకున్న పార్టీ ఇప్పుడు మూడో స్థానంలో నిలిచింది. అంతర్గత విభేదాలు, స్పష్టమైన వ్యూహం లోపం, నాయకత్వ సమన్వయం లేకపోవడం అన్ని కలిసి ప్రభావం చూపినట్టు కనిపిస్తోంది. కేడర్ స్థాయిలో ఉన్న గందరగోళం ఓట్ల రూపంలో బయటపడింది. బీజేపీ ఒక్క స్థానం గెలవడం ప్రతీకాత్మకమైనదే అయినా రాజకీయంగా ప్రాధాన్యం కలిగిన పరిణామం. త్రిముఖ పోటీలో ఓట్ల విభజన దానికొక అవకాశం ఇచ్చింది. కార్పొరేషన్ లో అడుగు పెట్టడం ద్వారా భవిష్యత్ రాజకీయాలకు పునాది వేసుకున్నట్టైంది. సీపీఎం కూడా ఒక స్థానం గెలిచి తన ఉనికిని నమోదు చేసింది.


### ››› అసలు రాజకీయం ఇప్పడే మొదలు..

ఈ ఎన్నికల్లో అసలు కీలక పాత్ర స్వతంత్రులదే. 6 మంది స్వతంత్రులు గెలవడంతో ఇప్పుడు మేయర్ ఎన్నికలో వారి మద్దతే నిర్ణాయకం అవ్వనుందని అందరు భావిస్తున్నారు. కాంగ్రెస్ 22. సీపీఐ 22. మెజార్టీకి ఇంకా 9 అవసరం. ఇక్కడినుంచి అసలు రాజకీయాలు మొదలవుతాయి. ఎవరు ఎవరితో చేతులు కలుపుతారు? స్వతంత్రులు ఎటు మొగ్గుతారు? బీఆర్ఎస్ పాత్ర ఏమవుతుంది? ఇవే ఇప్పుడు పట్టణ రాజకీయాల్లో ప్రధాన చర్చ. అయితే ఈ ఫలితాలు ఓటర్ల సమతుల్య తీర్పు. ఏ ఒక్క పార్టీకి పూర్తి అధికారం ఇవ్వలేదు. ఏ పార్టీని పూర్తిగా తిరస్కరించలేదు. అధికారానికి చెక్ పెట్టారు. ప్రతిపక్షానికి హెచ్చరిక ఇచ్చారు. అందరు కలిసి పట్టణ అభివృద్ధికి పని చేయాలన్న సందేశం ఇచ్చారు. నిజంగా చెప్పాలంటే పట్టణ ఓటర్లు ఇక్కడి నేతలకు, రాజకీయాలకు తమ స్థానల లెక్కలను నేర్పించారు. కొత్తగూడెం ఇప్పుడు హంగ్ కార్పొరేషన్ మాత్రమే కాదు. ఇది రాజకీయ చాతుర్యానికి పరీక్ష కూడా. మేయర్ పీఠం కోసం జరిగే సమీకరణాలే పట్టణ పాలన దిశను నిర్ణయిస్తాయి. ఎన్నికల ఫలితాలు ఒక అధ్యాయం ముగిసినట్టు కాదు. అసలు రాజకీయ కథ ఇప్పుడు మొదలైంది.

# పుర పోరులో హస్తం జోరు

- 22 వార్డులకు గాను 17 వార్డులు కైవసం చేసుకున్న కాంగ్రెస్ పార్టీ
- బిఆర్ఎస్ 2, స్వతంత్రులు 2, కాంగ్రెస్ బిజెపి 1
























**అశ్వారావుపేట, ఫిబ్రవరి 13, ప్రజాజ్యోతి :** అశ్వారావుపేట మున్సిపల్ ఎన్నికల ఫలితాలలో అధికార కాంగ్రెస్ జైత్ర యాత్ర కొనసాగించింది. ప్రతిపక్ష బీఆర్ఎస్, బీజేపీలు గట్టిగానే పోటీ ఇస్తాయని ఆశించిన అనుకున్నంత పోటీ ఇవ్వలేక చతిగలబడ్డాయి . అశ్వారావుపేట మున్సిపాలిటీలో కాంగ్రెస్ పార్టీ ఘనవిజయం సాధించింది. విడుదలైన మున్సిపల్ ఎన్నికల ఫలితాల్లో కాంగ్రెస్ తన ఆధిపత్యాన్ని చాటుకుంటూ మున్సిపాలిటీని సొంతంచేసుకుంది. మొత్తం 22 వార్డులకు గాను కాంగ్రెస్ పార్టీ ఏకంగా 17 స్థానాలను గెలుచుకుని స్పష్టమైన మెజారిటీని సాధించింది. ఇక బీఆర్ఎస్ 2 వార్డులకు పరిమితం కాగా, స్వతంత్రులు 2, బీజే పీ 1 వార్డులలో విజయం సాధించింది ఎవరెవరు గెలిచారంటే.

## మున్సిపల్ కార్పొరేషన్ పోరులో సుజాత నగర్ మండలంలో విజేతలు వీరే

- 20సిపిఐ,21సిపిఎం,22 కాంగ్రెస్,23 కాంగ్రెస్ డివిజన్ లో విజేతలు










**సుజాత నగర్ ప్రజాజ్యోతి ఫిబ్రవరి 13:** కార్పొరేషన్ పరిధిలో 11 వ తారీకు జరిగిన ఓటింగ్ లో 13 వ తారీకు రోజు ఫలితాలు వచ్చాయి. వివరాలు లోకి వెళ్తే సుజాత నగర్ మండలం లో మొత్తం నాలుగు డివిజన్ లు కాగా 20 వ డివిజన్ నుండి మూడ్ గణేష్ 277 ఓట్ల తో సిపిఐ పార్టీ నుండి, 21 వ డివిజన్ చింతలపూడి శ్రావణి 333 ఓట్ల తేడాతో సిపిఎం పార్టీ నుండి, 22 వ డివిజన్ లో లింగం పుష్పావతి 250 ఓట్ల తేడాతో కాంగ్రెస్ పార్టీ నుండి మరియు 23 వ డివిజన్ నుండి బానోత్ అనిత 320 ఓట్ల తేడాతో కాంగ్రెస్ పార్టీ నుండి అత్యధిక మెజారిటీ తో గెలుపొందారు. ప్రజలు అందరు ఎన్నుకోబడిన కార్పొరేటర్లు అందరికి సమన్యాయం చేయాలనీ డివిజన్ అభివృద్ధికి తొడ్పాడాలని ప్రజలు కోరుకుంటున్నారు. మూడ్ గణేష్ మాట్లాడుతూ నన్ను గెలిపించిన 20 డివిజన్ ప్రతి ఒక్కరికి ధన్యవాదములు మీకు ఎటువంటి సమస్య వచ్చినా నన్ను కలవండి అని చెప్పారు. చింతలపూడి శ్రావణి మాట్లాడుతూ నేను మొదటి సారిగా ఎన్నికలలో 21 వ డివిజన్ లో నిలబడ్డాను నన్ను ఇంత మెజారిటీ తో గెలిపించిన అందరికి నమస్కారాలు, మీకు కావలసిన ప్రతి ఒక్కటి వచ్చేలా నేను కష్టపడతానని మాట ఇచ్చారు. నాకు ఒక ఫోన్ చేస్తే చాలు మీ సమస్య పై పోరాడి సాధిస్థా అని అన్నారు.లింగం పుష్పావతి మాట్లాడుతూ నన్ను గెలిపించిన 22 వ డివిజన్ ప్రజలకు, నాకు సపోర్ట్ చేసిన రాజకీయ నాయకులకు, నన్ను నమ్మి బి ఫామ్ ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ కి ఎప్పటికి రుణపడి వుంటాను అని, 22 వ డివిజన్ లో ఎటువంటి సమస్య వచ్చిన నా ద్రుష్టి కి తీసుకొని వస్తే, ఆ సమస్య మీద పోరాటం చేసి మన డివిజన్ అభివృద్ధికి సహాయ పడతానని అంటున్నారు.బానోత్ అనిత మాట్లాడుతూ నన్ను గెలిపించిన ప్రజలకి రుణపడి వుంటాను అని, 23 డివిజన్ అభివృద్ధికి తొడ్పాటు పడతానని అన్నారు.

# హస్తం సునామీలో.... కారు గల్లంతు

























- **మున్సిపల్ ఎన్నికల్లో వార్ వన్ సైడ్**
- **కాంగ్రెస్-19.. బిఆర్ఎస్-3, స్వతంత్రులు ఇద్దరు గెలుపు**
- **చైర్మన్ పీఠం కాంగ్రెస్ కైవసం**
- **గత ఎన్నికల ఫలితాలు పునరావృతం**




**ఇల్లందు, ఫిబ్రవరి 13, ప్రజాజ్యోతి:** ఇల్లందు మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ సునామీలో బిఆర్ఎస్ గల్లంతై వార్ వన్ సైడ్ అయిందనే చెప్పొచ్చు. 24 వార్డులకు గాను కాంగ్రెస్ 19, బిఆర్ఎస్ –3, స్వతంత్రులు –2 స్థానాల్లో విజయం సాధించారు. 1వ వార్డులో స్వతంత్ర అభ్యర్థి షేక్ సైదా మియా 120 ఓట్లు, 2వ వార్డులో దొడ్డ కిరణ్ మిత్ర (కాంగ్రెస్) 259 ఓట్లు, 3వ వార్డు అజ్మీరా వంశీ (కాంగ్రెస్) 258 ఓట్లు, 4వ వార్డు మహమ్మద్ కుష్బూ (కాంగ్రెస్) 425 ఓట్లు, 5వ వార్డు చిల్లా విజయ భారతి (కాంగ్రెస్) 248 ఓట్లు, 6వ వార్డు రాధ కమల్ కోరి (కాంగ్రెస్) 123 ఓట్లు, 7వ వార్డు గోపగాని రాజు (కాంగ్రెస్) 34 ఓట్లు, 8వ వార్డు రేఖ స్వరూప (కాంగ్రెస్) 444 ఓట్లు, 9వ వార్డు గందె పద్మ (కాంగ్రెస్) 161 ఓట్లు, 10వ వార్డు మెరుగు కార్తీక్ (కాంగ్రెస్) 86 ఓట్లు, 11వ వార్డు మొగిలి లక్ష్మి (కాంగ్రెస్) 143 ఓట్లు, 12వ వార్డు రంప రమ్య (కాంగ్రెస్) 229 ఓట్లు, 13వ వార్డు దండు సారయ్య (బిఆర్ఎస్) 40 ఓట్లు, 14వ వార్డు నిరుడు ఉపేంద్ర (కాంగ్రెస్) 306 ఓట్లు, 15వ వార్డు సోని భాయి కోరి (కాంగ్రెస్) 98 ఓట్లు, 16వ వార్డు ఉల్లింగ విజయలక్ష్మి (కాంగ్రెస్) 264 ఓట్లు, 17వ వార్డు పెండేల రాజు (కాంగ్రెస్) 358 ఓట్లు, 18వ వార్డు పాబోలు స్వాతి (బిఆర్ఎస్) 7 ఓట్లు, 19వ వార్డు పింగళి అనూహ్య (బిఆర్ఎస్) 234 ఓట్లు, 20వ వార్డు మహమ్మద్ జాఫర్ (కాంగ్రెస్) 79 ఓట్లు, 21వ వార్డు నీలాపు రమేష్ (కాంగ్రెస్) 104 ఓట్లు, 22వ వార్డు కోర్లపాటి శివ కిరణ్ (స్వతంత్ర) 186 ఓట్లు, 23వ వార్డు కొండపల్లి సరిత (కాంగ్రెస్) 90 ఓట్లు, 24వ వార్డు చేనిగారపు శృతి (కాంగ్రెస్) 425 ఓట్లతో విజయం సాధించారు. విజయం సాధించిన కాంగ్రెస్ నూతన కౌన్సిలర్లను ఎమ్మెల్యే కోరం కనకయ్య, మాజీ మున్సిపల్ చైర్మన్ దమ్మలపాటి వెంకటేశ్వరరావు, సీనియర్ కాంగ్రెస్ నాయకుడు కోరం సురేందర్, బిఆర్ఎస్ కౌన్సిలర్లను మాజీ ఎమ్మెల్యే బానోత్ హరిప్రియ అభినందించారు.

**గత ఎన్నికల ఫలితాలే పునరావృతం**

గత బిఆర్ఎస్ హయాంలో జరిగిన మున్సిపల్ ఎన్నికల్లో బిఆర్ఎస్ 19 కౌన్సిలర్ స్థానాలను గెలుచుకోవడం జరిగింది. అదేవిదంగా సిపిఐ– 1, సిపిఐ (యంఎల్) న్యూడెమోక్రసీ–1, స్వతంత్రులు ముగ్గురు గెలిచారు. తదనంతరం రాజకీయ పరిణామాల నేపథ్యంలో ఇద్దరు స్వతంత్ర అభ్యర్థులు అప్పటి అధికార బిఆర్ఎస్ పార్టీలో చేరారు. ప్రస్తుతం మున్సిపల్ ఎన్నికల్లో సైతం అధికార కాంగ్రెస్ పార్టీలో 19 మంది కౌన్సిలర్లు గెలవడం జరిగింది.

**చైర్మన్ పీఠం కాంగ్రెస్ కైవసం**

ఇల్లందు మున్సిపాలిటీలో 24 వార్డులకు గాను 19 వార్డులలో కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్లు విజయం సాధించారు. దీంతో ఇల్లందు పురపాలక చైర్మన్ పీఠం కాంగ్రెస్ కైవసం చేసుకుంది. మున్సిపాలిటీలో 24 వార్డులకు గాను 13 వార్డులలో విజయం సాధిస్తే చైర్మన్ పీఠం కైవసం చేసుకునే అవకాశం ఉంటుంది. కానీ అధికార కాంగ్రెస్ పార్టీ 19 స్థానాలలో గెలవడం వల్ల చైర్మన్ పీఠం ఏకపక్షం కానుంది.

**గతంలో పాలకవర్గంలో.. ప్రస్తుత పాలకవర్గంలో కౌన్సిలర్లుగా**

గత మున్సిపల్ పాలకవర్గంలో 20వ వార్డు కౌన్సిలర్ గా కొనసాగిన మొగిలి లక్ష్మి రిజర్వేషన్ మారడంతో 11వ వార్డు నుండి పోటీ చేసి గెలుపొందారు. గతంలో 18వ వార్డు కౌన్సిలర్ గా ఉన్న పాబోలు స్వాతి అదే వార్డు నుంచి మరోసారి విజయం సాధించారు. గతంలో 21వ వార్డు కౌన్సిలర్ గా ఉన్న కొండపల్లి సరిత ప్రస్తుతం 23వ వార్డు నుంచి గెలుపొందారు.

**ఆ వార్డులోనే అత్యధిక మెజార్టీ**

మున్సిపల్ ఎన్నికల్లో 8వ వార్డు కాంగ్రెస్ అభ్యర్థి రేఖ స్వరూప రవిశంకర్ 444 ఓట్ల మెజార్టీతో విజయం సాధించారు. అదేవిధంగా 4వ వార్డు అభ్యర్థిని మహమ్మద్ కుష్బూ, 24 వ వార్డు అభ్యర్థిని చేనిగారపు శృతి 425 ఓట్ల మెజార్టీతో విజయం సాధించారు. అత్యల్పంగా 18వ వార్డు బిఆర్ఎస్ అభ్యర్థిని పా బోలు స్వాతి 7 ఓట్ల మెజార్టీతో విజయం సాధించారు.

**పోలీసుల భారీ బందోబస్తు**

మున్సిపల్ ఎన్నికల పోలింగ్ కేంద్రం వద్ద మూడంచల భద్రత ఏర్పాటు చేశారు. జిల్లా ఎస్పీ పర్యవేక్షణలో, ఇల్లందు డిఎస్పి యు వెంకన్న బాబు ఆధ్వర్యంలో ఇల్లందు, గుండాల సీఐలు, ఎస్ఐలు, సిబ్బందితో భారీ బందోబస్తు ఉంచారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు భద్రతను కట్టుదిట్టం చేశారు.

# 81 బెటాలియన్ సివిక్ యాక్షన్ ప్రోగ్రాం

- విద్యార్థులకు సైకిల్స్, దుస్తుల పంపిణీ






**చర్ల, ఫిబ్రవరి 13 (ప్రజా జ్యోతి ):** చర్ల సరిహద్దు రాష్ట్రమైన ఛత్తీస్గఢ్ బీజాపూర్ జిల్లా ఊసురు మండల పరిధిలోని భీమవరం లో శుక్రవారం సిఆర్పిఎఫ్ బెటాలియన్ ఆధ్వర్యంలో సివిక్ యాక్షన్ ప్రోగ్రాం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మల్లంపేట చిన్న ఊట్లపల్లి, భీమారం గ్రామాలకు చెందిన నిరుపేద ఆదివాసీలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. సి ఆర్ పి ఎఫ్ ఈ 81 బెటాలియన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ సమావేశానికి 81 బెటాలియన్ కామాండెంట్ శ్రీ ముఖేష్కుమార్ సింగ్, సెకండ్ ఇన్ కమాండెంట్ దేవేంద్ర సింగ్ కేశవ్, కోబ్రా బెటాలియన్ 206, సెకండ్ ఇన్ కమాండెంట్ 81 బెటాలియన్ హిమానుష్ప్రసాద్, డాక్టర్ దామోదర్ సింగ్ ,ఈ 81 బెటాలియన్ శ్రీధర్ లు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న మూడు గ్రామాల ఆదివాసీల విద్యార్థులకు లాటరీ పద్ధతిలో 25 మందికి సెకండ్ ఇన్ కమాండెంట్ హిమానిష్ప్రసాద్ చేతుల మీదుగా ఆదివాసీ విద్యార్థులకు సైకిళ్లు, మందులు,దుస్తులు అందజేశారు. అనంతరం ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఆదివాసీలందరికీ డాక్టర్ దామోదర్ సింగ్ ఆధ్వర్యంలో వివిధ రకాల వ్యాధులతో బాధపడుతున్న వారందరికీ వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సెకండ్ ఇన్ కమాండెంట్ కమాండెంట్ హిమానుష్ప్రసాద్ మాట్లాడుతూ భీమారం గ్రామంలో క్యాంప్ ఏర్పాటు చేసి సంవత్సరం గడుస్తుంది అని క్యాంప్ ఏర్పాటు చేయకముందు ఈ గ్రామాల్లో విద్యుత్ గాని,రోడ్లు గాని త్రాగునీరు సదుపాయాలు లేక ఆదివాసీలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొనేవారు. క్యాంపులు ఏర్పాటు చేసిన తర్వాత కేంద్ర ప్రభుత్వం,రాష్ట్ర ప్రభుత్వం గ్రామాలకు రోడ్డు, మంచినీరు విద్యుత్తు వంటి సదుపాయాలు కల్పించిందన్నారు.సివిక్ యాక్షన్ ప్రోగ్రాంలో గ్రామాల్లో వివిధ ఆరోగ్య సమస్యలతో బాధపడుతున్న వారికి మందులు అందించామని, అలాగే గ్రామంలోని కొంతమందికి సైకిళ్లను పంపిణీ చేసారు . గ్రామాల్లోని యువత కోసం డిస్పోజబుల్ ప్లేట్లు, గ్లాసులు తయారు చేసే యంత్రాలను త్వరలో అందించనున్నామని తెలిపారు. గ్రామాల్లోని రైతులుకు పుట్టగొడుగుల పెంపకం పై అవగాహన కల్పించడం జరుగుతుందని ఈ అవకాశాన్ని గ్రామస్తులు వినియోగించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిఆర్పిఎఫ్ అధికారులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ గెలుపుకు సహకరించిన ప్రజలకు ధన్యవాదాలు



**ఇల్లందు, ఫిబ్రవరి 13, ప్రజాజ్యోతి:** ఇల్లందు మున్సిపాలిటీ పరిధిలోని రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య ఆదేశాల మేరకు 11వ వార్డు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని మొగిలి లక్ష్మి చేతి గుర్తుపై ఓటు వేసి 143 ఓట్ల మెజార్టీతో గెలిపించిన వార్డు ప్రజలకు శుక్రవారం మహిళా కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గోచికొండ శ్రీదేవి ధన్యవాదాలు తెలిపారు. ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని మొగిలి లక్ష్మి గెలుపు కోసం మహిళగా తాను నిరంతరం కృషి చేయడం జరిగిందని గుర్తు చేశారు. తనకు పార్టీ టికెట్ ఇవ్వకపోయినప్పటికీ పార్టీ కోసం పనిచేసినానని, తాను 25 ఏళ్ళుగా కాంగ్రెస్ పార్టీలోనే కొనసాగుతున్నానని, పార్టీని నమ్ముకుని ఉన్నానని, రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ఎమ్మెల్యే కోరం కనకయ్య అలోచించి తనకు రాష్ట్రం, జిల్లాలో ఒక నామినేటెడ్ పదవి ఇవ్వాలని కోరారు.

## ఘనంగా పోస్టల్ మెగా మేళా

- ముఖ్యఅతిథిగా హాజరైన ఐపిపిబి మేనేజర్ శరత్ చంద్ర, ఈ బయ్యారం ఎస్సై సురేష్






**పినపాక,ఫిబ్రవరి 13(ప్రజాజ్యోతి ):** పినపాక మండలం ఈ బయ్యారం గ్రామ పంచాయతీ కార్యాలయం ఆవరణలో పోస్టల్ శాఖ ఆధ్వర్యంలో పోస్టల్ మెగా మేళా కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. గ్రామీణ ప్రజలకు పోస్టల్ సేవలను చేరువ చేయడం, కేంద్ర ప్రభుత్వ పొదుపు పథకాలపై అవగాహన కల్పించడం, ఇండియా పోస్టు పేమెంట్స్ బ్యాంక్ సేవలను విస్తరించడం లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని చేపట్టారు.ఈ కార్యక్రమానికి ఖమ్మం గాంధీచౌక్ బ్రాంచ్ ఐపిపిబి మేనేజర్ శరత్ చంద్ర ముఖ్య అతిథిగా హాజరయ్యారు. మణుగూరు సబ్ డివిజన్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోస్ట్ రామ్మూర్తి , మణుగూరు సబ్ డివిజన్ మెయిల్ ఓవర్ సీల్ సత్యనారాయణ, మధు పాల్గొని పోస్టల్ శాఖ అందిస్తున్న సేవలపై ప్రజలకు వివరణ ఇచ్చారు. గ్రామంలో పోస్టల్ సేవలను మరింత సమర్థంగా అందించేందుకు తీసుకుంటున్న చర్యలను వారు వివరించారు.ఈ సందర్భంగా సుకన్య సమృద్ధి యోజన, పబ్లిక్ ప్రావిడెంట్ ఫండ్, రికరింగ్ డిపాజిట్ , సీనియర్ సిటిజన్ సేవింగ్స్ స్కీమ్ వంటి పొదుపు పథకాల ప్రాముఖ్యతను వివరించారు. మహిళలు సుకన్య సమృద్ధి యోజనపై ఆసక్తి చూపారు. వృద్ధులు సీనియర్ సిటిజన్ సేవింగ్స్ స్కీమ్ గురించి వివరాలు తెలుసుకున్నారు. రైతులు, కూలీలు ఇండియా పోస్టు పేమెంట్స్ బ్యాంక్ ద్వారా నగదు జమ, ఉపసంహరణ, డబ్బు బదిలీ, బిల్ చెల్లింపుల వంటి సేవలను ఎలా వినియోగించుకోవాలో తెలుసుకున్నారు.కార్యక్రమానికి స్థానిక ఈ. బయ్యారం సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ ఎస్ఐ సురేష్ హాజరై ప్రజలకు భద్రతా పరమైన సూచనలు చేశారు. పోస్టల్ అందించే ఇన్సూరెన్స్ సేవలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. బయ్యారం గ్రామ ఉపసర్పంచ్ సందీప్ రెడ్డి మాట్లాడుతూ గ్రామ ప్రజలు ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. గ్రామ పెద్దలు గంగిరెడ్డి వెంకటరెడ్డి పాల్గొని పోస్టల్ శాఖ చేపట్టిన ఈ కార్యక్రమాన్ని అభినందించారు.ఈ మెగా మేళా సందర్భంగా అనేకమంది కొత్త ఖాతా లు ప్రారంభించడంతో పాటు పలు సేవలను వినియోగించుకున్నారు. గ్రామంలోనే పోస్టల్ మరియు బ్యాంకింగ్ సేవలు అందుబాటులో ఉండటం వల్ల ప్రజలు ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పోస్టల్ సిబ్బంది దీక్షితులు, సర్వేశ్వరరావు, పోస్టుమెన్ శ్రీనివాసరావు, అనిల్, ప్రసాద్, చారి, పాల్గొన్నారు.

## మీరు నాపై ఉంచిన విశ్వాసాన్ని జీవితాంతం గౌరవిస్తాను

- చింతలపూడి పార్వతి జగన్
- నా వెంట నిలిచింది మీ ప్రేమ, మీ ఆశీర్వాదం, మీ అండదండలు
- రాజకీయం లో గెలుపు ఓటములు సహజం
- ఈ ఎన్నికల ప్రయాణంలో నేను ఒకరిని కాదు, మీరందరు
- నా 22వ డివిజన్ కుటుంబ సభ్యులు



**సుజాత నగర్ ప్రజాజ్యోతి ఫిబ్రవరి 13:** మండలం లో కార్పొరేటర్ అభ్యర్థినీగా పోటీ చేసిన నాకు మీరు చూపిన విశ్వాసం, ఇచ్చిన మద్దతు, చేసిన సహాయం ఇవన్నీ నా జీవితంలో ఎన్నటికీ మరిచిపోలేని అమూల్యమైన జ్ఞాపకాలు,ప్రతి ఇంటి తలుపు తట్టినప్పుడు మీరు ప్రతి తల్లి, అక్క, చెల్లి అన్నా, తమ్ముళ్లు ప్రతి ఒక్కరు నాపై చూపిన ఆప్యాయత ప్రతి చేతి కలుపులో కనిపించిన నమ్మకం ప్రతి మాటలో వినిపించిన ప్రోత్సాహం ఇవన్నీ నా హృదయంలో శాశ్వతంగా నిలిచిపోతాయి.రాజకీయం లో గెలుపు ఓటములు సహజం కానీ మీ ప్రేమను గెలుచుకోవడం నా నిజమైన విజయం.ఇకపై కూడా మీ కష్టసుఖాల్లో మీ వెంట నిలబడి, మన 22వ డివిజన్ అభివృద్ధి కోసం నా శక్తివంచన లేకుండా పనిచేస్తాను.నా 22వ డివిజన్ కుటుంబ సభ్యులకు,ప్రజలకు. బిఆర్ఎస్ పార్టీ నాయకత్వానికి మాకు బలపరిచి మా వెంట ఉన్న సిపిఐ పార్టీ నాయకత్వానికి పేరుపేరునా హృదయపూర్వక ధన్యవాదాలు.

## మావోయిస్టుల డంప్ స్వాధీనం





**చర్ల, ఫిబ్రవరి 13:(ప్రజా జ్యోతి ):** ఛత్తీస్గఢ్ రాష్ట్రంలోని నారాయణపూర్ జిల్లాలో శుక్రవారం నక్సల్ వ్యతిరేక ఆపరేషన్ లో భాగంగా గురువారం ఓంగర్ అటవీ పర్వత ప్రాంతంలో ఉమ్మడి శోధన ఆపరేషన్ నిర్వహించగా ఈ ఆపరేషన్ను 29వ బెటాలియన్ ఇండో–టిబెటన్ బోర్డర్ పోలీస్ నారాయణపూర్ పోలీసుల సంయుక్త బృందం నిర్వహించింది. ఈ ఆపరేషన్కు డిప్యూటీ కమాండెంట్ శ్రీ వికాస్ పచార్ నాయకత్వం వహించారు. విశ్వసనీయ సమాచారం ఆధారంగా, ఉమ్మడి దళాలు ఈ ప్రాంతంలో ఇంటెన్సివ్ సెర్చ్ ఏరియా డామినేషన్ ఆపరేషన్ నిర్వహించాయి. క్లిష్ట భౌగోళిక పరిస్థితులు అటవీ–పర్వత ప్రాంతంలో ఇంటెన్సివ్ సెర్చ్ సమయంలో, భద్రతా దళాలు నక్సలైట్లు దాచిపెట్టిన పెద్ద మొత్తంలో పేలుడు పదార్థాలు ఆయుధాలను స్వాధీనం చేసుకోవడంలో భద్రతా బలగాలు విజయవంతమయ్యాయి. స్వాధీనం చేసుకున్న పదార్థాల వివరాలు 175 మీటర్ల పారిశ్రామిక ప్రైమా కార్డ్ (సుమారు 3.5 రోల్స్), 10 మీటర్ల సేఫ్టీ ఫ్యూజ్,10 రోల్స్ ఎలక్ట్రిక్ వైర్ఒక ఐ ఈ డి మెకానిజం,ఒక దేశీయంగా తయారు చేసిన పిస్టల్,రెండు స్టీల్ కంటైనర్లు,1 5 అడుగుల పొడవున్న భారీ బోరింగ్ పైపు ప్రాథమిక అంచనా ప్రకారం పైన పేర్కొన్నని ఐ ఈ డి లను తయారు చేయడానికి భద్రతా దళాలకు హాని కలిగించడానికి ఉపయోగించాలని ఉద్దేశించబడింది అని భద్రతా దళాల అప్రమత్తత సత్వర చర్య కారణంగా నక్సలైట్ కుట్రను భగ్నం చేశారు అని అధికారులు అన్నారు .స్వాధీనం చేసుకున్న అన్ని పదార్థాలన సురక్షితంగా భద్రపరిచి నిర్వీర్యం చేయడానికి అవసరమైన చట్టపరమైన తదుపరి చర్యలు తీసుకుంటున్నారు అని భవిష్యత్తులో మిగిలిన నక్సలైట్ కార్యకలాపాలను పూర్తిగా తొలగించడానికి ఇటువంటి శోధన కార్యకలాపాలు క్రమం తప్పకుండా కొనసాగుతాయి అని ఇండో–టిబెటన్ బోర్డర్ పోలీస్ యొక్క 29వ బెటాలియన్ నారాయణ్పూర్ పోలీసులు ఈ ప్రాంతంలో శాంతి భద్రత మ అభివృద్ధిని నిర్ధారించడానికి కట్టుబడి ఉన్నారు అని ఏదైనా అనుమానాస్పద కార్యకలాపాలను వెంటనే భద్రతా దళాలకు తెలియజేయాలని పౌరులను అధికారులు కోరారు.